క్లుప్తంగా

జర్నలిస్టు కుటుంబానికి ఎంపీ చేయూత



ఆర్థికసాయం అందజేస్తున్న ఎంపీ రవిచంద్ర

ఖమ్మం సహకారనగర్: రెండు నెలల క్రితం రోడ్డు ప్రమాదంలో గాయపడిన జర్నలిస్టు పాశం వెంకటేశ్వర్లుకు ఎంపీ వద్దిరాజు రవిచంద్ర ఆర్థిక సాయం అందించారు. ఈ మేరకు శనివారం జర్నలిస్టు ఇంటికి వెళ్లిన ఎంపీ రూ.30వేల నగదు అందించడంతో పాటు ఆరోగ్య వివరాలు ఆరా తీశారు. టీయూడబ్ల్యూజే(టీజేఎఫ్) జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఆకుతోట ఆదినారాయణ, చిర్రా రవితో పాటు వెన్నబోయిన సాంబశివరావు, రామకృష్ణ, ప్రశాంత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నియామకం

ఖమ్మం మామిళ్లగూడెం: మాదిగ హక్కుల దండోర తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్‌గా కొరిపల్లి శ్రీనివాస్ మాదిగ నియమితులయ్యారు. ఈ మేరకు సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు యాతాకుల భాస్కర్ మాదిగ నియమక పత్రం అందజేశారు. శ్రీనివాస్ నియామకంపై పలువురు అభినందించారు.

ఆటో యూనియన్ కార్యవర్గం ఎన్నిక



వెంకన్న, అధ్యక్షుడు

నేలకొండపల్లి: నేలకొండపల్లి టూ కూసుమంచి ఆటో అడ్డా యూనియన్ కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు యూనియన్ అధ్యక్షుడు పులిపాటి వెంకన్న ప్రకటించారు. శనివారం కార్యవర్గం సమావేశం ను నిర్వహించారు. అధ్యక్షుడిగా వెంకన్న (మల్లేపల్లి), ఉపాధ్యక్షుడిగా మహేష్, ప్రధాన కార్యదర్శిగా మహమ్మద్ పాషా, జాయింట్ సెక్రటరీలుగా శ్యామలేటి నరేందర్, పఠాన్ నాగుల్‌మీరా, ఆటో లైసెన్స్ విభాగం ప్రతినిధిగా ఎస్.కె.రఫీ, ఫిర్యాదుల విభాగంగా దారా వెంకటనారాయణ, గౌరవ అధ్యక్షుడుగా బల్లి వెంకన్న, జ్వాలా వీరస్వామి, వెంకన్నలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా అర్హత కలిగిన ఆటో డ్రైవర్ల, యాజమానులకు ఆటో కొనుగోలుకు ప్రభుత్వం రుణాలు అందించాలని కోరారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల్లో ప్రాధాన్యత కల్పించాలని కోరారు.

తాగునీటి ఎద్దడి నివారణకు ఆరుబోర్లు..

రఘునాథపాలెం: మండలంలోని పువ్వాడనగర్‌గ్రామ పంచాయతీలో ఆరు బోర్లు వేసి చేతి పంపులను అమర్చడం జరిగిందని సర్పంచ్ కంపాటి లలిత రవి తెలిపారు. శనివారం చేతి పంపులను ప్రారంభించారు. మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ ఆదేశాలతో ఆరు బోర్లు వేసి పంపులను బిగించి తాగు నీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు.

దాడి చేసిన ఇద్దరిపై కేసు

కూసుమంచి: మండలంలోని పాలేరు గ్రామంలో శుక్రవారం రాత్రి వ్యక్తిపై గొడ్డలితో గాయపర్చిన ఇద్దరిపై శనివారం పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన పరుశురాంపై తొడేటి వెంకన్న, అతని కుమారుడు చింటూ గొడ్డలితో దాడిచేసి గాయపర్చారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రమేష్‌కుమార్ తెలిపారు.

నగరంలో సినిమాలు

తిరుమల	సార్
వినోద	బలగం
సాయిరాం	ఆర్గానిక్ మామా హైబ్రిడ్ అల్లుడు
ఆదిత్య	వినరో భాగ్యము విష్ణుకథ
శ్రీనివాస	వాల్తేరు వీరయ్య
సుందర్	సాచి

- ఖమ్మం గాంధీచౌక్

ఖమ్మం రైతుబజార్, సమీకృత మార్కెట్

కూరగాయలు కేజీ ధర (రూ.ల్లో)		ఆకుకూరల కట్టలు (రూ.ల్లో)	
టమాట	24	బచ్చలికూర	2
వంకాయ	26		10
బెండకాయ	66	పాలకూర	3
పచ్చిమిర్చి	36		20
కాకర	40	చుక్కకూర	2
బీర	40		10
దొండ	38	తోటకూర	2
పొట్లకాయ	36		10
చిక్కుడు	60	గోంగూర	2
గోరుచిక్కుడు	36		10
క్యాబేజీ	14	మెంతికూర	5
క్యాలీఫ్లవర్	25		20
ఆలుగడ్డ	22	కొత్తిమీర	1
చామగడ్డ	64		15
క్యారెట్	16	పుదీన	1
క్యాప్సికం	50		15

-ఖమ్మం వ్యవసాయం



డిమాండ్ ఉన్న పంటలను సాగు చేస్తే ఏ రైతుకైనా నష్టం లేకుండా లాభాలు గడించవచ్చు. జామ పండు అంటే సర్వ రోగ నివారణి అని.. దాన్ని ఎవరైనా తినొచ్చని డాక్టర్లు సైతం చెబుతున్నారు. ఈ సిద్ధాంతాన్ని నమ్మిన ఓ గిరిజన రైతు థైవాన్ రకానికి చెందిన జామ తోటను సాగు చేస్తూ లాభాలు గడించవచ్చని నిరూపిస్తున్నాడు. నాణ్యమైన విత్తనం నాటి కాయ చూస్తేనే తినేయాలనిపించే విధంగా దిగుబడి సాధించాడు. ఒక్కో కాయ అరకేజీ పైగా కాయ బరువు ఉంటూ.. రైతుకు మంచి ఫల సాయం అనిపిస్తోంది. పలువురి రైతులకు ఆదర్శంగా నిలుస్తున్న గిరిజన రైతు తేజావత్ రాములు, ఆయన సాగు చేస్తున్న తైవాన్ సాగుపై 'సాక్షి' ప్రత్యేక కథనం..

టేస్టీ టేస్టీ.. తైవాన్!



మంచుకొండలో గిరిజన రైతు రాములు సాగు చేసిన తైవాన్ జామ తోట

జామ సాగుతో రైతుకు లాభాల పంట

- డిమాండ్‌కు తగ్గట్టుగా తోట సాగు
- కిలో రూ.20 చొప్పున అమ్మకాలు
- మంచి రుచితో పాటు నాణ్యమైన సైజు
- లాభాలు గడిస్తూ.. ఆదర్శంగా నిలుస్తున్న గిరిజన రైతు

సండే స్పెషల్

రఘునాథపాలెం: జిల్లా కేంద్రానికి 15 కిలోమీటర్ల దూరంలో ఉన్న రఘునాథపాలెం మండలం మంచుకొండకు చెందిన రైతు తేజావత్ రాములు.. తనకున్న నాలుగు ఎకరాల్లో తైవాన్ రకం జామ తోట సాగు చేశాడు. పండ్ల తోట ఎంతో ఆశాజనకంగా పెరిగి దిగుబడి సాధిస్తూ అధిక లాభాలు గడిస్తున్నాడు. గతంలో పత్తి, మిర్చి తదితర వాణిజ్య పంటలు వేసి ప్రకృతి వైపరిత్యాలు, పండిన పంటలకు గిట్టుబాటు ధర లేక... కూలీల సమస్యతో ఇబ్బంది పడి సరైన ఆదాయం రాకపోవడంతో రైతు దృష్టి డిమాండ్ ఉన్న పంటల వైపు మళ్లింది. దీంతో రాములు ఈ ఏడు తనకున్న నాలుగు ఎకరాల్లో థైవాన్ రకానికి చెందిన జామ తోట సాగు చేశాడు. మొక్క నాటే సమయంలోనే అనేక చోట్ల ఆరా తీసి మంచి నాణ్యమైన దిగుబడి రకాన్ని ఎంపిక చేసి సాగు చేశాడు.

తోట వద్దకే వ్యాపారులు..

గత 10 రోజులు నుంచి జామ తోట కోతకు వచ్చింది. ఒక్కో కాయ సైజు అర కేజీకి పైగానే ఉంటుందని రైతు తెలిపారు. ప్రస్తుతం రోజుకు రెండు, మూడు క్వింటాళ్ల మేర దిగుబడి వస్తుందని.. తోట వద్దకే వ్యాపారులు, ఇతర కొనుగోలుదారులు వచ్చి తీసుకెళ్తున్నారు. మరో వారం రోజులు అయితే రోజుకు టన్నుల్లోనే కాయలు దిగుబడి వస్తుందని రైతు ఆశాభావం వ్యక్తం చేశాడు. ఎకరానికి మొక్క కొనుగోలు నుంచి.. నాటి, రక్షణ చర్యలు, తదితర అన్ని రకాల పెట్టుబడులు కలిపి రూ.70 వేల నుంచి రూ. లక్ష వరకు ఖర్చు అయినట్లు చెప్పాడు. తోట వద్దనే కిలో రూ.20 చొప్పున అమ్మకాలు చేస్తున్నాడు. మంచి రుచితో పాటు నాణ్యమైన సైజులో ఉండటంతో బాగా డిమాండ్ పెరిగింది. రక్షణ చర్యలు మినహా పెద్దగా ఇతర వాణిజ్య పంటల మాదిరిగా పని లేదని, దీంతో సాగు ఈజీగానే ఉందని రైతు పేర్కొన్నాడు.

పలువురి సన్మానం..

మంచి విత్తనం ఎంచుకొని కాయ సైజు, నాణ్యతతో కూడిన దిగుబడి తీసుకొస్తూ, ఉద్యానవ పంటల ద్వారా మంచి లాభాలు గడించవచ్చని నిరూపిస్తున్నాడు రైతు రాములు. అయితే తైవాన్ జామ సాగులో ప్రతిభ చాటుకున్న రైతుని ఇటీవల రఘునాథపాలెం రైతు వేదికలో నిర్వహించిన రైతు సదస్సులో.. ఉద్యానవన పంటలతోనూ లాభాలు గడించవచ్చని తెలిసేలా పలువురికి ఆదర్శంగా నిలిచిన రైతును శాస్త్రవేత్తలు, ఉద్యానవన, వ్యవసాయ అధికారులు, రైతు ప్రతినిధులు సన్మానించారు.

ఆశాజనకంగా సాగు...



జామ సాగు చాలా ఆశాజనకంగా ఉంది. ఆరంభంలో కాస్త భయపడ్డా. మా గ్రామంతో పాటు చుట్టుపక్కల కొంతమంది రైతులు కూరగాయలు సాగు చేస్తూ మంచి ఫలితాలు రాబడుతున్నారు. వారిని ఆదర్శంగా తీసుకొని జామ సాగు చేయాలని అధికారులకు కలిశాను. మంచిరకమైన తైవాన్‌ను ఎంపిక చేసి మొక్కలు నాటాను. ఇప్పుడే దిగుబడి ప్రారంభమైంది. కాయ సైజును బట్టి అమ్ముతున్నా.

– తేజావత్ రాములు, రైతు, మంచుకొండ



రైతును అభినందిస్తున్న అధికారులు, రైతు బంధు సమితి ప్రతినిధులు(ఫైల్)

రాంరెడ్డి వెంకటరెడ్డి ఆశయాలు సాధించాలి



నివాళులర్పిస్తున్న నాయకులు

కామేపల్లి(కారేపల్లి): మాజీ మంత్రి రాంరెడ్డి వెంకటరెడ్డి ఆశయాలను సాధించేందుకు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు కృషి చేయాలని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాంరెడ్డి గోపాల్‌రెడ్డి అన్నారు. శనివారం మండల పరిధిలోని కొత్తలింగాల గ్రామంలో మాజీ మంత్రి రాంరెడ్డి వెంకటరెడ్డి వర్ధంతిని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ మేరకు రాంరెడ్డి సోదరులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అనాతలకు అన్నం ఫౌండేషన్‌లో అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండలాధ్యక్షుడు గింజల నర్సింహారెడ్డి, రాంరెడ్డి కృష్ణారెడ్డి, జెడ్పీటీసీ బానోత్ వెంకట ప్రవీణ్‌కుమార్ నాయక్, వర్కింగ్ ప్రెసిడెంట్ దమ్మలపాటి సత్యనారాయణ, ఎంపీటీసీలు రాంరెడ్డి జగన్నాథరెడ్డి, నల్లమోతు లక్ష్మయ్య, మాళోత్ శంకర్, సర్పంచులు ఎల్.సునీత, కె.నాగయ్య, నాయకులు భూక్య దళ్‌సింగ్, డాక్టర్ రాంచందర్ నాయక్, డాక్టర్ జీ.రవి, గోపిరెడ్డి, మద్దినేని రమేష్, సురేందర్‌జైన్, దేవెండ్ల రామకృష్ణ, డి.అనురాధ, ఆలోత్ శివ, మోహన్, మాళోత్ బావ్‌సింగ్, అప్పన పిచ్చయ్య, వి.సైదులు, తదితరులు పాల్గొన్నారు.

నేలకొండపల్లి: మాజీ మంత్రి రాంరెడ్డి వెంకటరెడ్డి సేవలు మరవలేనివని కాంగ్రెస్ సేవాదళ్ పాలేరు నియోజకవర్గ కన్వీనర్ బచ్చలకూరి నాగరాజు అన్నారు. మండలం లోని గువ్వలగూడెం లో శనివారం రాత్రి రాంరెడ్డి వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి జెర్రిపోతుల అంజిని, నాయకులు పాలడుగు అప్పారావు, చిన్నకోటయ్య, వంగూరి వెంకయ్య, ఉపేందర్, మోహన్‌రావు, లాజర్, వీరస్వామి , శశికిరణ్ పాల్గొన్నారు.

మొక్కుబడి నివేదికలు చదవొద్దు..

రఘునాథపాలెం: గత సమావేశానికి, ఈ సమావేశానికి డాక్టర్ రాకుండా కేవలం సిబ్బందిని పంపించి వైద్యశాఖ మొక్కుబడి నివేదిక చదివించడంతో ఎం ఉపయోగమని, ఆ నివేదిక చదవొద్దంటూ పలువురు ప్రజా ప్రతినిధులు ఆగ్రహం వ్యక్తం చేశారు. హాజరుకాని వారిపై, ఆయాశాఖల అధికారులపై చర్యలు తీసుకునే విధంగా చర్యలు తీసుకోవాలంటూ శనివారం జరిగిన రఘునాథపాలెం మండల సర్వసభ్య సమావేశంలో డిమాండ్ చేశారు. ఎంపీపీ భూక్యా గౌరి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయాశాఖల అధికారులు తమ శాఖల నివేదికలను చదివి వినిపించారు. గ్రామాల్లో కుక్కల బెడద అధికంగా ఉందని పశు సంవర్ధక శాఖ ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారని ప్రశ్నించారు. వ్యవసాయానికి సంబంధించి విద్యుత్ సరఫరా సమయపాలన లేకుండా ఉంటే మోటార్లు ద్వారా సాగు చేసి పంటలను ఎలా చేయాలన్నారు. మూడు నెలలకు ఒకసారి జరిగే సమావేశానికి కూడా అధికారులు సమయం కేటాయించకపోవడం దారుణమని, రాని అధికారులకు నోటీసులు జారీ చేయాలని ఎంపీపీ గౌరి, వైస్ ఎంపీపీ గుత్తా రవిలు ఎంపీడీఓ రామకృష్ణను కోరారు. ఎంపీటీసీలు, సర్పంచులు, అధికారులు పాల్గొన్నారు.

అనురాధకు అవార్డు



అవార్డు అందుకుంటున్న అనురాధ

ఖమ్మం సహకారనగర్: నగరంలోని ఎస్ఆర్‌బీజీఎన్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గణిత విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ ప్రతిగడప అనురాధ ఐఐటీ బాంబే శనివారం మాస్టర్స్ అవార్డు అందుకున్నారని కళాశాల ప్రిన్సిపాల్ డా.మొహ్మద్ జాకీరుల్లా తెలిపారు. ఈ సందర్భంగా శనివారం అనురాధను అధ్యాపకులు అభినందించారు. ఐఐటీ బాంబే అందించే ఇన్స్పిరేషన్ టెక్నాలజీ కోర్సుల్లో శిక్షణ ఇప్పించి, సాఫ్ట్‌వేర్ ఉద్యోగాలు వచ్చేలా విద్యార్థులను ప్రోత్సహించేలా కృషి చేసినందుకు గాను అవార్డు అందుకున్నారన్నారు. అభినందించిన వారిలో ఐక్యూఏసీ కోఆర్డినేటర్ డా.సత్యవతి, వైస్ ప్రిన్సిపాల్స్ డా.బి.వి.రెడ్డి, జీవన్ కుమార్, అధ్యాపకులు ఉన్నారు.

'స్తంభాద్రి'లో శ్రీ లక్ష్మీయాగం



యాగం నిర్వహిస్తున్న పండితులు, భక్తులు

ఖమ్మంగాంధీచౌక్: ఖమ్మం నగరంలోని శ్రీ స్తంభాద్రి లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో నిర్వహిస్తున్న 28వ వార్షిక శ్రీలక్ష్మీ జయంతి ఉత్సవాల్లో భాగంగా శనివారం శ్రీ లక్ష్మీయాగాన్ని నిర్వహించారు. ఉత్సవమూర్తికి అభిషేకం, అలంకరణలు చేసిన అనంతరం అగ్నిప్రతిష్ఠ, శ్రీ లక్ష్మీయాగాలను పండితులు సాంప్రదాయ పద్ధతుల్లో శాస్త్రోక్తంగా జరిపారు. ఈ సందర్భంగా రుణ విమోచన హోమంను కూడా నిర్వహించారు. ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ గోలి వెంకటేశ్వర్లు(చిన్న), కార్యనిర్వహణాధికారి కొత్తూరు జగన్మోహన్‌రావుల పర్యవేక్షణలో కార్యక్రమాలను నిర్వహించారు. భక్తులు పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

అభివృద్ధి నిరంతర ప్రక్రియ



ఎమ్మెల్యే కందాళను సన్మానిస్తున్న పాలకవర్గం

నేలకొండపల్లి: అభివృద్ధి అనేది నిరంతర ప్రక్రియ అని పాలేరు ఎమ్మెల్యే కందాళ ఉపేందర్‌రెడ్డి పేర్కొన్నారు. నేలకొండపల్లి మేజర్ పంచాయతీకి సీఎం కేసీఆర్ ప్రకటించిన రూ.10 కోట్ల నిధులు విడుదలైన సందర్భంగా పాలకవర్గం ఆధ్వర్యంలో శనివారం ఎమ్మెల్యేకు పౌరసన్మానం ఏర్పాటుచేశారు. ఈకార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఈ నిధులతోనే అభివృద్ధి ఆగదని, ఇంకా నిధులు తెచ్చేందుకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు. నిధులతో అవసరమైన పనులు చేసేందుకు ప్రణాళిక రూపొందించాలని సూచించారు. ఎంపీడీఓ కె.జమలారెడ్డి, సర్పంచ్ నవీన్, ఎంపీటీసీలు దోసపాటి కల్పన, వెంకటలక్ష్మి, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

పరామర్శ

కూసుమంచి: నాయకన్‌గూడెం గ్రామానికి చెందిన బుర్రి వెంకన్న ఇల్లు శుక్రవారం గ్యాస్ సిలిండర్ పేలి ధ్వంసం అయి సర్వం కోల్పోగా శనివారం బాధిత కుటుంబాన్ని ఎమ్మెల్యే కందాల ఉపేందర్‌రెడ్డి, డీసీసీబీ చైర్మన్ కూరాకుల నాగభూషణం వేర్వేరుగా పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. పరామర్శించిన వారిలో సర్పంచ్ కాసాని సైదులు, వైస్ ఎంపీపీ కంచర్ల పద్మ, యాదవసంఘం జిల్లా అధ్యక్షుడు బారి మల్సూర్, వర్కింగ్ ప్రెసిడెంట్ గంగరాజు, మండలాధ్యక్షుడు ఎర్రబోయిన వీరభద్రం, గడ్డం గంగయ్య, దాసరి వెంకన్న, శీలం లచ్చయ్య, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

పౌష్టికాహారం అందజేత

నేలకొండపల్లి: క్షయ రోగులకు స్థానిక ప్రభుత్వ హాస్పిటల్‌లో క్షయ రోగులకు పౌష్టికాహారాన్ని సామాజిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్.కె.రాజేష్ ప్రారంభించారు. ప్రధాన మంత్రి టీబీ ముక్త్ భారత్ అభియాన్‌లో భాగంగా హాస్పిటల్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. రాజ్యసభ సభ్యులు, హెటిరక్ష సంస్థల వ్యవస్థాపకులు డాక్టర్.బండి పార్ధసారధి రెడ్డి అందించిన కిట్లను పంపిణీ చేసినట్లు తెలిపారు. వైద్యాధికారులు డాక్టర్.శ్రావణ్‌కుమార్, డాక్టర్.గీత, టీబీ నోడల్ అధికారి బీ.వీరన్న, పీహెచ్ఎన్. దుర్గ, సూపర్ వైజర్ దేవయ్య, మహేష్, అనిల్ పాల్గొన్నారు.

సన్మానం

ఖమ్మం మామిళ్లగూడెం: ఇటీవల రిటైర్డ్ అయిన ఆర్టీసీ ఉద్యోగులను శనివారం ఘనంగా సత్కరించారు. ఖమ్మం డిపో స్టోర్స్ సూపర్ వైజర్ బి.వెంకన్న, సీనియర్ అసిస్టెంట్ కె.వీరయ్య, కండక్టర్ కేవీ.రెడ్డి దంపతులను సన్మానించారు. డీఎం శ్రీనివాస్, సీఐ రామయ్య, నాయకులు భద్రం పాల్గొన్నారు.

శ్రద్ధతో చదవండి..



మాట్లాడుతున్న సీహెచ్‌జీకే ప్రసాద్

ఖమ్మం సహకారనగర్: పరీక్షలు సమీపిస్తున్న క్రమంలో విద్యార్థులు ఒత్తిడికి గురికాకుండా శ్రద్ధతో చదువుకొని ఉన్నత స్థానాలకు చేరుకోవాలని న్యూవిజన్ విద్యాసంస్థల చైర్మన్ సీహెచ్‌జీకే ప్రసాద్ అన్నారు. శనివారం 9వ తరగతి విద్యార్థులు పదో తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశాన్ని నిర్వహించారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..కష్టపడి జాగ్రత్తగా చదువుకుంటే జీవితం విజయపథంలో నడుస్తుందన్నారు. విద్యార్థులు చేసిన నృత్యాలు అందరిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో అకాడమిక్ డైరెక్టర్లు సిహెచ్. కార్తీక్, ప్రిన్సిపాల్స్ ఎండి అబాద్ అలీ, జెవి మైఖేల్, సిహెచ్.మాధవి తదితరులు పాల్గొన్నారు.

ఇష్టంతో చదివితేనే లక్ష్య సాధన



మాట్లాడుతున్న ఎంపీ వద్దిరాజు రవిచంద్ర

ఖమ్మం సహకారనగర్: విద్యార్థులు ఇష్టపడి చదవడం ద్వారా ఉన్నత స్థానాలకు చేరుకోవడంతో పాటు తల్లిదండ్రులను ఆకాంక్షలను నెరవేర్చవచ్చని ఎంపీ వద్దిరాజు రవిచంద్ర తెలిపారు. నగరంలోని టైనిటాట్స్ పాఠశాల 23వ వార్షికోత్సవాన్ని శనివారం నిర్వహించగా ముఖ్య అతిథులుగా ఎంపీ రవిచంద్ర, కేఎంసీ మేయర్ పునుకొల్లు నీరజ, సుడా చైర్మన్ బచ్చు విజయ్‌కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర మాట్లాడుతూ విద్యార్థులు చిన్నతనం నుంచే చదువుపై దృష్టి సారించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. పాఠశాల కరస్పాండెంట్ శెట్టి భాస్కర్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో చదువులో ప్రతిభ కనబర్చిన వారిని సన్మానించగా, విద్యార్థులు చేసిన నృత్యాలు ఆకట్టుకున్నాయి. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

క్రీడాభివృద్ధిలో భాగస్వాములు కండి



డీవైఎస్‌ఓను సన్మానిస్తున్న అధ్యాపకులు

ఖమ్మం స్పోర్ట్స్: ఔత్సాహిక క్రీడాకారులను ప్రోత్సహిస్తూ క్రీడాభివృద్ధిలో భాగస్వాములు కావాలని జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి ఎం.పరంధామరెడ్డి సూచించారు. నగరంలోని యూనివర్సిటీ ఫిజికల్ ఎడ్యూకేషన్ కళాశాల విద్యార్థుల ఫేర్‌వెల్ డే శనివారం ఏర్పాటుచేశారు. ఈసమావేశంలో డీవైఎస్ఓ ముఖ్యఅతిథిగా మాట్లాడుతూ పాఠశాల విద్యార్థులను ప్రోత్సహిస్తూ క్రీడామైదానాల వైపు తీసుకెళ్లేందుకు బీపీఈడీ విద్యార్థులు కృషి చేయాలన్నారు. అనంతరం విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకోగా, పీజీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సీహెచ్.రవికుమార్, ప్రొఫెసర్ కె.రాజేందర్, వైస్ ప్రిన్సిపాల్ వెంకటయ్య, అధ్యాపకులు పి.శ్రీను, పి.కోటి, పి.మధు తదితరులు పాల్గొన్నారు.

'నాలుగేళ్లుగా పన్ను చెల్లించడం లేదు'

ఖమ్మంరూరల్: మండలంలోని బారుగూడెంలో ఉన్న మహ్మదీయ కళాశాల యాజమాన్యం నాలుగేళ్లుగా ఇంటి పన్ను చెల్లించడం లేదని సర్పంచ్ పి.పాండు తెలిపారు. పంచాయతీ కార్యాలయంలో శనివారం ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. పంచాయతీకి ట్రాక్టర్ కొనుగోలు సమయాన రూ.6లక్షలు ఇచ్చిన మాట వాస్తవమే అయినా ఈ విషయమై ఉన్నతాధికారులకు తీర్మానం పంపించామని పేర్కొన్నారు. అయితే, నాలుగేళ్ల ఇంటి పన్ను బకాయి రూ.50.60 లక్షలు చెల్లించాల్సి ఉన్నా ఇబ్బంది పెడుతున్నారని, తక్షణమే చెల్లించి గ్రామాభివృద్ధికి సహకరించాలని సూచించారు.

'వాస్తవాలను తారుమారు చేస్తున్న కేంద్ర ప్రభుత్వం'



మాట్లాడుతున్న నరేందర్

ఖమ్మంమయూరిసెంటర్: కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం వాస్తవాలను తారుమారు చేసి ప్రజలను తప్పుదారి పట్టిస్తోందని రవన్న మెమోరియల్ ట్రస్ట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ పుసులూరి నరేందర్ విమర్శించారు. ఖమ్మంలోని రామనర్సయ్య విజ్ఞాన కేంద్రంలో శనివారం రాయల సుభాష్ చంద్రబోస్(రవన్న మెమోరియల్) ట్రస్ట్ సర్వసభ్య సమావేశం చైర్మన్ గుర్రం అచ్చయ్య అధ్యక్షతన జరగగా నరేందర్ మాట్లాడారు. ఈనెల 10న హైదరాబాద్‌లో జరగనున్న రవన్న వర్ధంతి సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో వడ్డెల్లి కృష్ణమూర్తి, రాయల చంద్రశేఖర్, ఆళ్ల రామారావు, వి.మనోహర్‌రాజు, వై.కృష్ణయ్య, రాయల రవి, చావా రమేష్, చావా సత్యనారాయణ, ప్రసాద్, కృష్ణయ్య, గోకినేపల్లి వెంకటేశ్వరరావు, యోగానందం, చావా రాము, ఆర్.శివలింగం, జి.రామయ్య, సీహెచ్.శిరోమణి, ఝాన్సీ, కె.నాగేశ్వరరావు, ఆవుల అశోక్ పాల్గొన్నారు.

అభివృద్ధికి కృషి చేయాలి

కామేపల్లి(కారేపల్లి): అధికారులు ప్రజాప్రతినిధులతో సమన్వయంతో మండలాభివృద్ధే లక్ష్యంగా పని చేయాలని ఎంపీపీ బానోత్ సునీత అన్నారు. శనివారం కామేపల్లి మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ బానోత్ సునీత అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులతో సమీక్ష నిర్వహించారు. అధికార, ప్రతిపక్ష పార్టీల సర్పంచులు, ఎంపీటీసీలు ఎంపీపీ బానోత్ సునీతకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ ఎస్‌కె.సిలార్ సాహెబ్, తహసీల్దార్ కోట రవికుమార్, ఎంపీఓ జివి.సత్యనారాయణ, ఎంపీటీసీలు గుగులోత్ గబ్రు, మాళోత్ రాంచందర్, సర్పంచులు అజ్మీర రాందాస్, జర్పుల రామారావు, జి.అనంతరాములు, ఏపీఎం కె.సురేందర్‌బాబు, ఏఈ శ్రీనివాసులు, ఏఓ బి.తారాదేవి, ఏపీఓ శ్రీరాణి పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రంలో మహిళా దినోత్సవం

ఖమ్మంరూరల్: మండలంలోని జలగంనగర్ అంగన్‌వాడీ కేంద్రంలో శనివారం మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళల హక్కులు, చట్టాలు, లింగ వివక్షత, పోషకాహారం గురించి వివరించారు. సీడీపీఓ సరస్వతి, న్యాయవాది కన్నమ్మ, సూపర్‌వైజర్లు సువర్చల, లక్ష్మి విజయలక్ష్మి, సరిత, పాల్గొన్నారు.

ఖమ్మం మామిళ్లగూడెం: ఖమ్మంలోని 23వ డివిజన్‌లో అంగన్‌వాడీ కేంద్రాల్లో శనివారం అన్నప్రాసన నిర్వహించారు. కార్పొరేటర్ షేక్ మగ్బూల్ కార్యక్రమాన్ని ప్రారంభించగా ఐసీడీఎస్ సూపర్‌వైజర్ పుష్పలత, టీచర్లు విజయలక్ష్మి, సలిమాబేగం, నాయకులు లియాస్ పాషా, అజా పాల్గొన్నారు.

గ్యాస్ ధరల పెంపుతో భారం

ఖమ్మంరూరల్: మోదీ ప్రభుత్వం వంటగ్యాస్ ధరలు పెంచి సామాన్య, మధ్యతరగతి ప్రజలపై మోయలేని భారం మోపిందని పీఓడబ్ల్యూ పాలేరు డివిజన్ కమిటీ నాయకురాలు జి. వసుమతి అన్నారు. శనివారం మండలంలో గ్యాస్ ధరలను తగ్గించాలని సిలిండర్లను ప్రదర్శిస్తూ నిరసన తెలిపారు. ప్రజాపంథా మండల కార్యదర్శి మలీదు నాగేశ్వరరావు, ఆర్. యాదగిరి, శీలం.పూలమ్మ, రామదాసు, రామలింగం, కందుల. స్వామి, కె. సత్యవతి, సైదమ్మ, ఉమా, శ్రీదేవి, నాగమణి, పిచ్చమ్మ, అరుణ, రూప తదితరులు పాల్గొన్నారు.

అటెన్షన్ ప్లీజ్

రహదారి ఆక్రమణ



మండలంలోని రాజేశ్వరపురంలో చెరువు సమీపంలోని వీధిలో రహదారి ఆక్రమణకు పాల్పడ్డారు. నడిరోడ్డుపై కట్టెలు, ముళ్ల కంచెలు ఏర్పాటు చేశారు. ఎవరికి వారే దారిపై అడ్డంగా ఉంచారు. రాకపోకలకు వీలుగా సౌకర్యం కల్పించాలని గ్రామస్తులు కోరుతున్నారు. ఇప్పటికైనా పాలకవర్గం, పంచాయతీ అధికారులు స్పందించి ముళ్ల కంచెలు, కట్టెలను తొలగించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. - నేలకొండపల్లి

ప్రశ్నించాల్సిన అధికారి : చిరంజీవి, పంచాయతీ కార్యదర్శి, రాజేశ్వరపురం
సెల్ నంబర్ : 9490735475